క్లుప్తంగా

వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని తేవాలి



ఆర్మూర్: వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి 3 ఎకరాలలోపు భూమి కలిగిన వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలన్నారు. గీత, చేనేత, బీడీ కార్మికులకు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కూలీలకు నెలకు రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాన్న, కిషన్, నసీర్, పార్వతీ, రాజేశ్వర్, రమేష్, వడ్డెన్న, సీతారాం, పెద్దన్న, కిషోర్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ తొలగింపులు ఆపాలి

పెర్కిట్(ఆర్మూర్): ఎండీఎం కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈమేరకు వారు బుధవారం ఆర్మూర్ ఎంఈవో రాజ గంగారాంకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో తొలగించిన ఎండీఎం కార్మికురాలు సుజాతను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిలిపివేసి ధర్నా చేయనున్నట్లు వెల్లడించారు. నాయకులు పల్లపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య, భూమన్న, రఫీక్, సాజిద్ ఖాన్, ఖలీల్, ఎండీఎం కార్మికులకు సుజాత, సత్యమ్మ, దైవాయిలు పాల్గొన్నారు.

'అచీవ్‌మెంట్ సర్వే'కు విద్యార్థులను సన్నద్ధం చేయాలి



బోధన్: ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఈ నెల 30న నిర్వహించనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులకు సన్నద్ధం చేయాలని బోధన్ ఎంఈవో నాగయ్య హెచ్ఎంలను ఆదేశించారు. పట్టణంలోని డిప్యూటీ డీఈవో కార్యాలయంలో బుధవారం మండల స్థాయి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. 3, 6, 9వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. హెచ్ఎంలు సూర్యకుమార్, రత్నాకర్, ఆరిఫోద్దీన్, బాలచంద్రన్, సీఆర్పీలు విజయ్,బాబు, యూసుఫ్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి



నవీపేట: రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో ట్రాన్స్‌కో శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు రమేష్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు, నాళేశ్వర్ మాజీ సర్పంచ్ ద్యాగసరిన్, మాజీ ఉప సర్పంచ్ బాగాజి లక్ష్మన్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



బాల్కొండ: పదో తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండ ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్ అన్నారు. ముప్కాల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో సమగ్ర సర్వేను మండల ప్రత్యేకాధికారి స్రవంతితో కలిసి పరిశీలించారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో గౌస్ మొహినొద్దీన్ , హెచ్ఎం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లల విడుదల

వర్ని: మోస్రాలోని ఊర చెరువులో చేప పిల్లలను బుధవారం వర్ని ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ విడుదల చేశారు. తహసీల్దార్ పండరీ, ఎంపీడీవో ప్రవీణ్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, శంకర్, రాథోడ్ పాల్గొన్నారు.

అధ్వానంగా కేశాపూర్ రహదారి

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు



మట్టిరోడ్డును తలపిస్తున్న మదన్‌పల్లి-కేశాపూర్ బీటీ రోడ్డు

మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి-కేశాపూర్ పంచాయతీ బీటీరోడ్డు అధ్వానంగా మారింది. అడుగడుగున గుంతలు ఏర్పడి, మట్టిరోడ్డును తలపిస్తుంది. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈప్రాంత ప్రజల అవసరాల దృష్ట్యా 2014–15 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మదన్‌పల్లి నుంచి వయా ఒడ్డెట్‌పల్లి, కేశాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.2కోట్ల 30లక్షల నిధులు మంజూరు చేసింది. 2015 ఆగస్టు 8న అప్పటి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పనులు ప్రారంభించారు. పనులు నత్తనడకన సాగి రెండేండ్లకు పూర్తి చేశారు. మళ్లీ ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేయించకపోవటంతో రోడ్డు పరిస్థితి కంకరతేలి, గుంతలమయంగా మారింది. ఫలితంగా సమీప గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగించాలంటేనే జంకుతున్నారు. ప్రధానంగా మదన్‌పల్లి, ఒడ్డెట్‌పల్లి, సట్లాపూర్ తండా, మదన్‌పల్లి తండాల ప్రజలకు వయా కేశాపూర్ రహదారి ద్వారా జిల్లా కేంద్రం కేవలం 7 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండటంతో వీరందరు ఎక్కువగా ఈ రహదారినే ఎంచుకుని రాకపోకలు సాగిస్తారు. ప్రస్తుతం ఈ రహదారి సరిగా లేకపోవడంతో అమ్రాద్, మాణిక్‌బండార్ నుంచి 15 కిలోమీటర్లు ప్రయాణం సాగించి వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికైన నాయకులు, అధికారులు స్పందించి మదన్‌పల్లి, కేశాపూర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

డాక్యుమెంట్ రైటర్ల ధర్నా



ఆర్మూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు, రియల్టర్లు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట బుధవారం డాక్యుమెంట్ రైటర్లు, రియల్టర్లు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రార్ లే-అవుట్ ప్లాట్‌లను పార్ట్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని, ఒక డాక్యుమెంట్ చేయడానికి రెండు గంటల సమయం పడుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేయడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. రియల్టర్లకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్టర్లు విశాఖ గంగారెడ్డి, మహేందర్, డాక్యుమెంట్ రైటర్స్ ప్రశాంత్, పాల భాస్కర్, బాబా, వెంకటేష్, సునీల్, ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



వేల్పూర్: బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాయకులు మల్కన్నగారి మోహన్, భానుచందర్, బద్దం రాజారెడ్డి, నర్సారెడ్డి, బోంపెల్లి గంగాధర్, నాగేశ్, రాజు, మధు, రమేశ్ పాల్గొన్నారు.

ఆలయాలపై దాడులను నియంత్రించాలి



బోధన్: హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. నాయకులు కందికట్ల వాసు, అర్వింద్, లింగం, కిరణ్, శ్రీను, రాజు, చిన్నా, సురేష్, సంతోష్, దీపక్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి



బోధన్: ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని టీఎస్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. పట్టణంలోని రైతు వేదిక భవనంలో బుధవారం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ సభ్యత్వం పొందిన వారికి రశీదులు అందించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. నాయకులు నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, దినేష్‌బాబు, జనార్దన్, జాకీర్, జాఫర్, ఉమాకిరణ్, సాయిలు, గురుచరణ్, సాయిబాబాగౌడ్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి



ఎడపల్లి(బోధన్): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులకు సూచించారు. మండలంలోని ఠానాకలన్ సింగిల్ విండో సబ్ సెంటర్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. ఎడపల్లి సింగిల్‌విండో పరిధిలో ఇప్పటివరకు 20వేల బస్తాలను రైతుల నుంచి కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఎంపీడీవో విఠల్, వినోద్, రాజారామ్, రైతులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మోర్తాడ్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏర్గట్ల మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో శివకృష్ణ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ విద్యార్థి వసతి గృహాన్ని బుధవారం ఆయన ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్‌లతో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ **నిత్యాన్నదానం ప్రారంభం**



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మాలాధారులకు నిత్యభిక్ష కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించారు. అంతకు ముందు ఆలయంలో సబ్‌కలెక్టర్, ట్రస్టు ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 1వరకు నిత్య బిక్ష ఏర్పాటు చేశామని, మొదటిరోజు బిక్షను పల్లెపాటి శ్రీధర్ ఏర్పాటు చేశారని ట్రస్టు అధ్యక్షుడు శివన్నారాయణ తెలిపారు. అన్నదాత కమిటీ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, సభ్యులు మాటూరి ప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్‌రావ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

■ **లింబాద్రి గుట్టపై గిరి ప్రదక్షిణ**



మోర్తాడ్: భీమ్‌గల్ మండలం లింబాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం భక్తులు గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగిస్తూ భక్తులు గుట్ట చుట్టూ స్వామివారిని స్మరించుకుంటూ ప్రదక్షిణ చేశారు. భీమ్‌గల్‌తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కరీంనగర్ జిల్లా నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

■ **బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడి పూజలు**

బాల్కొండ: లింబాద్రి గుట్టపై బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద పల్లకి



సేవలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు.

■ **బాల్కొండకు చేరిన జైనమత గురువుల పాదయాత్ర**

బాల్కొండ: జైనమత గురువు ప్రసన్న సాగర్ ఆధ్వర్యంలో బెంగుళూర్ నుంచి బద్రీనాథ్ వరకు చేపడుతున్న జైన మత గురువుల పాదయాత్ర బుధవారం బాల్కొండ మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడ ఓ ఫంక్షన్ హాలులో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. కిసాన్‌నగర్, ముప్కాల్, మీదుగా పాదయాత్ర కొనసాగింది. భక్తులు పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట్ పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు బుధవారం న్యాయవాది ముచ్చర్ల విజయ్ సామ్రాట్ సహకారంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్ఎం మంజుల, గోపాల్, సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మాక్లూర్: మండలంలోని గుత్ప ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శిరీష రాష్ట్రస్థాయి అండర్ 14 పరుగుపందెం పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ కవిత తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినిని హెచ్ఎం ద్రుపత్‌కుమార్, టీచర్లు అభినందించారు.


చిత్రలేఖనం పోటీలకు..

మాక్లూర్ మండలంలోని అమ్రాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మధుప్రియ, సాత్విక్‌లు రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని ఎంఈవో సత్యనారాయణ, హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

మత మార్పిడిని అడ్డుకున్న హిందూసంఘాలు

రుద్రూర్: మండల కేంద్రంలో ఓ హిందూ కుటుంబాన్ని బుధవారం క్రైస్తవులు మతమార్పిడి చేసేందుకు యత్నించగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు అడ్డుకున్నారు. నిరుపేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని మత మార్పిడికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి వివరాలు తెలుసుకుని ఘర్షణ జరగకుండా సముదాయించారు. నాయకులు ప్రశాంత్ గౌడ్, పార్వతి మురళి, గణేష్, సూర్యకాంత్, శివ ఉన్నారు.

పాఠశాలలో కంటివైద్య శిబిరం



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి, నీలా, కందకుర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సొసైటీ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు లక్ష్మీనారాయణ, వినయ్‌కుమార్, వైద్యసిబ్బంది రవీందర్, మల్లయ్య, ఉజ్మా, రామకృష్ణ, చిన్నయ్య, రాణి పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న సునీల్‌రెడ్డి

బాల్కొండ: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుందారపు శ్రీనివాస్ తండ్రి గంగాధర్ మృతి చెందడంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పాల్గొని, మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వీడీసీ ఆగడాలను అరికట్టాలి

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామ వీడీసీ ఆగడాలను అరికట్టాలని అంబేడ్కర్ యువజన సంఘ జిల్లా అధ్యక్షుడు ఇత్వార్‌పేట్ లింగన్న డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన వీడీసీ బాధితుడు సంజీవ్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వీడీసీలో కొందరు సభ్యులు నియంత్రుల్లా వ్యవహరిస్తూ, ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

పోస్టుమార్టం గది నిర్మాణం కోసం స్థల పరిశీలన

మోర్తాడ్: మోర్తాడ్ ఆస్పత్రిలో పోస్టుమార్టం గదిని నిర్మించడానికి అనువైన స్థలం కోసం పంచాయతీ రాజ్ అధికారులు బుధవారం పరిశీలించారు. పీఆర్ ఈఈ భావయ్య, డీఈ, ఏఈలతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నాగభూషణం పాల్గొన్నారు.

కాళోజీ వర్ధంతి

మోర్తాడ్: మండల కేంద్రంలో బుధవారం కాళోజీ వర్ధంతిని టీయూఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కాళోజీ చిత్రపటానికి సంస్థ సభ్యులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సంస్థప్రతినిధులు గంగాధర్, రాజారాం, మల్లయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక

మోర్తాడ్: అస్సాంలోని గౌహతిలో త్వరలో జరుగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఏర్గట్ల ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు రాజశేఖర్‌ను బుధవారం సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

కొనసాగుతున్న మండలస్థాయి క్రీడలు



వేల్పూర్: మండలంలోని మోతె గ్రామంలో బుధవారం మండలస్థాయి క్రీడలు రెండోరోజు కొనసాగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఇతర ఆటలలో విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు. క్రీడలను తిలకించడానికి పాఠశాలల విద్యార్థులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. ఎంఈవో రేణుక, హెచ్ఎం గణేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో లోపాలు లేకుండా చూడాలి



కోటగిరి మండల కేంద్రంలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్



ఆర్మూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

సాక్షి నెట్‌వర్క్: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో లోపాలు లేకుండా చూడాలని సిబ్బందికి అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీవో రాజుగౌడ్ సూచించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సమగ్ర సర్వే కొనసాగుతోంది. ఈసందర్భంగా బుధవారం పలు మండలాల్లో కొనసాగుతున్న సర్వేను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. రుద్రూర్, వర్ని మండలాల్లో సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం తమ వివరాలను అధికారులకు అందించి సహకరించాలన్నారు. సర్వేను పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. మోర్తాడ్ మండలంలో సర్వేను ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్ పరిశీలించారు. ఆర్మూర్‌లో సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు.

రెంజల్ మండలంలో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. వేల్పూర్ మండలంలో సర్వేను ఎంపీవో సాయిలు పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.



ఏర్గట్లలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్



అంబేడ్కర్‌నగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

ధాన్యం కాంటాలు వెంటనే చేపట్టాలి

రుద్రూర్: కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు వెంటనే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. పోతంగల్ మండలం కల్లూర్‌లో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యంపై ఆందోళన చేశారు. ఈమేరకు బుధవారం వారు బీర్కూర్-పోతంగల్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులు కావస్తున్నా గోనె సంచులు లేవని తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంచులు తెప్పించి కాంటాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోతంగల్ విండో కార్యదర్శి అక్కడికి చేరుకొని రైతుల సమస్యను తెలుసుకున్నారు. గోనే బస్తాలు తెప్పించి కొనుగోలు ప్రారంభించారు. రైతులు పోచయ్య, మధు పటేల్, బాలుగౌండ, పీరుగొండ, భాస్కర్, బాల బోయి తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కల్లూర్ రైతులు

విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలి

బోధన్/బోధన్‌టౌన్: బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్యపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని టీజీవీపీ(తెలంగాణ విద్యార్థి పరిషత్) నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్య ఘటనను నిరసిస్తూ బుధవారం పట్టణంలో వారు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా టీజీవీపీ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ.. విద్యార్థిని బలవన్మరణం ఘటన వెనుక అసలు కారణాలేమిటో తేల్చాలన్నారు. కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘాలకు అనుమతి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నాయకులు నిఖిల్, ప్రసాద్, దత్తు, తదితరులు ఉన్నారు.



బోధన్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు

సమాచారం..

- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

ఆర్మూర్‌టౌన్: విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పెర్కిట్, ఆర్మూర్, అంకాపూర్ సబ్‌స్టేషన్ అనుసంధానం కారణంగా ఆయా స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 10గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	మట్కా(తెలుగు) -9.40 లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.05 7.35 క (తెలుగు) -4.20 అమరన్(తెలుగు) - 10.50
స్క్రీన్-2	డమ్మీ మూవీస్ -3.00 5.30 8.00 10.30
స్క్రీన్-3	కంగువ (తెలుగు)-12.00 3.20 6.40 10.00
స్క్రీన్-4	అమరన్(తెలుగు)-11.30 మట్కా -3.00 6.25 9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ తెలుగు-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15,10.45
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30

లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		

– నిజామాబాద్ బిజినెస్